

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 16 జనవరి 2025 | 11 పేజీలు


# సంబరంగా సంక్రాంతి సంబరాలు



## - వాకిట్లో ముచ్చట గొలిపే ముగ్గులు

## - గాలిపటాలతో చిన్నారుల కేరింతలు





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం సంక్రాంతి పండుగను అంగరంగా వైభవంగా నిర్వహించారు. పొద్దు పొడవక ముందే నిద్ర లేచిన ఆడపడుచులు తలంటు చేసి ఇంటిముందు అలుకు చల్లి ఇంద్ర ధనుస్సులను తలపించే ముగ్గులు వేసి గొబ్బిదేవతకు పూజలు చేసి ఇంటి ముందు హరిదాసులు కీర్తనలు పడుతుంటే గంగిరెద్దుల వారు, బుడబుక్కలోల్లు ఇంటి ముందు సందడి చేస్తుంటే వారికి దానధర్మాలు చేయగా చిన్నారులు గాలి పటాలతో కేరింతలు కొడుతుంటే ఆయా వార్డులు, గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించగా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయగా ఆయా చోట్ల గోధరంగదేవి కళ్యాణం నిర్వహించగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. (వివరాలు లోపలి పేజీల్లో)





# ఏసీబీ వలలో సబ్ రిజిస్టర్

## - 5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం..

**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధి కారులు బుధవారం దాడులు నిర్వహించి సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దిన్‌ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ వీ.వీ రమణమూర్తి తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని సాయిరాం నగర్ కాలనీలోని 266 గజాల స్థలంను మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ పదివేలు లంచం డిమాండ్ చేయగా మొదటి విడతలో రూ. 5 వేలు లంచం (మిగతా 2లో)



## పాదర్శకంగా సంక్షేమ పథకాల

# క్షేత్ర స్థాయి సర్వే

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.బుధవారం నాడు కలెక్టర్ జిల్లా ఉన్నత (మిగతా 2లో)

## పేదలకు ఏది ముందు పంపకం...

# ఇందిరమ్మ ఇండ్లా...!? డబుల్ బెడ్ రూమ్ లా...!?

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడానికి ముందుకు వస్తుండగా... ఇప్పటికే పలు ప్రాంతాల్లో నిర్మాణం పూర్తయి వృధాగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏం చేస్తారో అని చర్చ ప్రజల్లో జోరుగా జరుగు తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రయోజనం కోసం 2016 మార్చి ఐదున అప్పటి రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని నాటి సీఎం కే చంద్రశేఖర రావు ప్రారంభిం చారు గ్రామీణ ప్రాంతాల్లో 200 చదరపు గజాలు పట్టణ ప్రాంతాల్లో 560 చదరపు అడుగుల స్థలంలో ఇల్లు నిర్మించాలని భావించారు. ఇందులో భాగంగా హుజూ రాబాద్ నియోజకవర్గంలో 3,000 ఇండ్లను మంజూరు చేసింది. కాగా వీటిలో 1,715 ఇండ్ల నిర్మాణం పూర్తి కాలేదు. 2లో..



# పారదర్శకంగా సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే

(మొదటి పేజి తరువాయి)

అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాల న్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాలన్నారు. నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల20లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 21 నుండి గ్రామ సభల /మున్సిపల్ వార్డ్ లలో సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు. క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్,ఆర్డీఓ లు మహేశ్వర్, రమేష్, మున్సిపల్ రెవిన్యూ అధికారులు, ఎంపీ డిఓ లు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు ఏది ముందు పంపకం...

# ఇందిరమ్మ ఇండ్లా...!? డబుల్ బెడ్ రూమ్ లా...!?

**సూర్య, హుజురాబాద్**

**గణేష్ నగర్‌లో ఇండ్ల నిర్మాణం**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో మంజూరైన ఇండ్లను హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ లో 500 ఇండ్లు నిర్మించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో 500 ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయి. మొదట గణేష్ నగర్ లో డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించారు అనంతరం మరికొన్ని ఇండ్లను కాకతీయ కెనాల్ ఉపకాల్వ ప్రక్కన మరికొన్ని ఇండ్లను నిర్మించారు. దాదాపు ఇండ్ల నిర్మాణం పూర్తయి వృధాగా ఉన్నాయి. గణేష్ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను తమకు కేటాయించాలని హుజురాబాద్ ప్రజలు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ గా ఉన్నప్పటినుండి అడుగుతూనే ఉన్నారు. కానీ వాటి పంపిణీ మాత్రం 2025 వరకు జరగలేదు. ప్రజల నుండి ఇండ్ల పంపిణీ కోసం దరఖాస్తులు తీసుకున్నప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీకి మోక్షం లభించడం లేదు. ఈలోగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మించడానికి ముందుకు వచ్చి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని ప్రస్తుతం సర్వే జరుగుతుంది. హుజురాబాద్ పట్టణంలో నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూములు అయినా ఇందిరమ్మ ఇండ్లైన కేటాయించేది పేద ప్రజలకే. నిర్మాణం పూర్తై వృధాగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పేద ప్రజలకు పంచకుండా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తే ఆ పథకానికి, ఈ పథకానికి లబ్ధిదారులు ఒక్కరే అవుతారు. అలాకాకుండా పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను అర్హులైన పేదలకు పంచి, ఇండ్లు ఇవ్వగా మిగిలిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపిక చేస్తే ప్రభుత్వ ధనం వృధా కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**మొదట డబుల్ బెడ్ రూములను పంచాలి..**

**- వాసు**



హుజురాబాద్ పట్టణంలో ఇదివరకే నిర్మించి వృధాగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను నిజమైన పేదలకు మొదట కేటాయించాలని జనతాదళ్ సెక్యులర్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్లూరి వాసు అన్నారు.

**అర్హులైన వారికి ఇవ్వాలి**

**- వేల్పుల ప్రభాకర్**



డబుల్ బెడ్ రూమ్ లైన,ఇందిరమ్మ ఇళ్లయిన నిజమైన పేదలకు మాత్రమే ప్రభుత్వం కేటాయించాలని ప్రజాసంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్ అన్నారు.

# మడిపల్లిలో అలరించిన ముగ్గుల పోటీలు

### - గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం...

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా హైకాన్ యూత్ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఆద్యంతం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మాజీ ఎంపిపిలు నేరెళ్ల రాజమల్లు గౌడ్, గంగారపు లత శ్యామ్, మాజీ ఉప సర్పంచులు కాయిత లింగారెడ్డి, పోషిని సత్యనారాయణ, బొనగాని యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ఆవశ్యకతను, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రజలకు అర్థమయ్యేలా రంగు రంగుల హరివిల్లులో ముగ్గులను తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న అంబాల శిరీష ప్రధమ బహుమతి, గంగారపు సాయిప్రియ ద్వితీయ బహుమతి, గంగారపు అనూష తృతీయ బహుమతులు గెలుపొందగా వారికి ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలలో మొత్తం 44 మంది మహిళలు పాల్గొనగా ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హైకాన్ యూత్ సభ్యులు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు గంగారపు ప్రదీప్ - మమత, గజ్జల లక్ష్మి, గణపాక లక్ష్మీశోభ, అంబాల సతీష్, అంబాల సాయిలు, గంగారపు తిరుపతి, కోడెపాక అరవింద్ లకు నిర్వాహకులు గంగారపు నాగరాజు, సాయిరాం, విక్రమ్, రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ





కార్యక్రమంలో మాజీ ఎంపిపి లు నేరెళ్ల రాజమల్లు గౌడ్, గంగారపు లతా శ్యామ్, ఉప సర్పంచులు కాయిత లింగారెడ్డి, పోషిని సత్యనారాయణ, బొనగాని యాదగిరి, ముగ్గుల పోటీ నిర్వాహకులు, మహిళలు, కాలనీ వాసులు, హైకాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సంబరంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య మెట్‌పల్లి:-**

డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలలలోని గ్రామాల్లో మంగళవారం సంక్రాంతి పండుగను అంగరంగా వైభవంగా నిర్వహించారు. పొద్దు పొడవక ముందే నిద్ర లేచిన ఆడపడుచులు తలంటు చేసి ఇంటిముందు అలుకు చల్లి ఇంద్ర ధనుస్సులను తలపించే ముగ్గులు వేసి గొబ్బిదేవతకు పూజలు చేసి ఇంటి ముందు హరిదాసులు కీర్తనలు పడుతుంటే గంగిరెద్దుల వారు, బుడబుక్కలోల్లు ఇంటి ముందు సందడి చేస్తుంటే వారికి దానధర్మాలు చేయగా చిన్నారులు గాలి పటాలతో కేరింతలు కొడుతుంటే ఆయా వార్డులు, గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించగా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయగా ఆయా చోట్ల గోధరంగదేవి కళ్యాణం నిర్వహించగా సంక్రాంతి సంబరాలు అబరాన్నంటాయి.

**ఘనంగా గోదారంగనాథుల కల్యాణం...**

సంక్రాంతి పండుగ సందర్భంగా పలు ఆలయాల్లో గోదారంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. పలువురు వారి గృహంలో గోదా రంగనాథుల కళ్యాణం నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

# ఏసీబీ వలలో సబ్ రిజిస్టర్

(మొదటి పేజి తరువాయి)

తీసుకుంటుండగా పట్టుపడ్డాడు. బాధితుడు ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకే విష్ణు ఫిర్యాదు చేయడంతో దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారులు సబ్ రిజిస్ట్రార్ అసిఫోద్దీన్, ఔట్ సోర్సింగ్ అటెండర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ ఆర్మూర్ రవి లను అదుపులోకి తీసుకున్నారు.

# ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గీత భవన్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్ హాజరై పార్టీ నాయకులూ కార్యకర్తలకు స్వీట్లతో వేడుకలు చేసుకోవడం జరిగింది. తదనంతరం రాష్ట్ర నాయకులూ ,జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కమిటీ తరుపున మాయావతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విదంగా రాజ్యాంగాన్ని రక్షించడం, దానిని అమలు చేయడం కోసం తన జీవిత సమస్తాన్ని ధారబోసిన బహుజన యోధుడు మాన్యవర్ కాన్షిరాం మార్గంలో , ఆయనలాగే తన సమస్తాన్ని బహుజన సమాజం కోసం ధారబోసి బహుజన ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ కుమారి మాయావతి గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అందరికంటే ముందుగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బిఎస్పీ ఎంపీ లతో మద్దతు ప్రకటించిన గొప్ప నాయకురాలు ఈ భారత దేశాన్ని భావి భారత ప్రధాని అవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్,జిల్లా ఇంచార్జిలు అక్కి బాలకిషన్ ,కల్లేపల్లి రాజేందర్ ,మంద బాలయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్ ,జిల్లా కోశాధికారి ఉల్లేందుల మహేష్ ,జిల్లా కార్యదర్శి మాతంగి మల్లయ్య,జిల్లా ఈసీ మెంబెర్ ఏదునూరి రమేష్ ,అసెంబ్లీ ఇంచార్జిలు నిషాని రాజమల్లు,మారేపల్లి మొగిలయ్య ,అసెంబ్లీ అధ్యక్షులు అస్తపురం మధు ,కాంపెల్లి రాజు ,మాతంగి తిరుపతి ,మహిళల నాయకురాలు ఆరెపల్లి సుధా ,అసెంబ్లీ కమిటీ ,మండల అధ్యక్షులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com




# ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## - కలెక్టర్, ఎస్పీ సమక్షంలో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన కూనవేణి నర్సయ్య గ్రామ సర్వే నెంబర్ 464/4లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమి



కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బుస్స లింగం గ్రామ సర్వే నెంబర్ 365/అ/2లో ఎకరం ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఆక్రమణ భూములను స్వాదినపర్చుకొని పేదలకు పంచేలా చర్యలు చేపట్టాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని పలు గ్రామాల్లో పేదలకు అందించాల్సిన భూములు అక్రమణలకు గురైన వాటిని స్వాదినపర్చుకోని నిరుపేదలకు పంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. బుధవారం మండలంలోని పొత్తూరు గ్రామంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశం సిపిఐ మండల కార్యదర్శి భూంపల్లి భూమిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ మండలంలో 7 వేల ఎకరాల ప్రభుత్వ భూములున్నాయని, అందులోనుండీ 15 వందల ఎకరాల



భూములు కొంత మంది రాజకీయ నాయకులు రెవెన్యూ శాఖ అధికారులను మచ్చిగా చేసుకోని కబ్జాలు చేసి పట్టాలు చేసుకోన్నట్లు ఆరోపణలు చేశారు. గత కొన్ని సంవత్సరాలనుండి జిల్లాలో 10 కోట్ల రైతు బంధును పొందారన్నారు. మండలంలోని ఓగులాపూర్,వెలిజీపూర్, ఆనంతారం, మండల కేంద్రమైన ఇల్లంతకుంట, రామోజీపేట గ్రామాల్లో వున్న ప్రభుత్వ భూములు అక్రమణలు జరిగినట్లు, వాటికి సహకరించిన రెవిన్యూ శాఖ అధికారుల ఆస్తులపై సిబిఐ విచారణ జరపాలని కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూమి లేని 20 వేల నిరుపేద కుటుంబాలున్నాయని, ఆ కుటుంబాలకు భూమిని పంచేలా ప్రజల పక్షాన సిపిఐ పార్టీ గత ప్రభుత్వ మాజీ మాజీ మంత్రి కేటీఆర్‌కు దరఖాస్తులు ఇచ్చినప్పటికి పట్టించుకున్న పాపనపోలేదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్, మీసం లక్ష్మణ్ యాదవ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సావనపల్లి మల్లేశంలు, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామలింగేశ్వరస్వామీ జాతర ఉత్సవాలు

## - ఆలయం చుట్టూ బండ్ల ప్రధక్షణ, అకట్టుకున్న మేకల బండి

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని జంగారెడ్డి పల్లే గ్రామంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామీ జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా కొనసాగాయి. ఆలయం చుట్టూ జంగారెడ్డిపల్లే గ్రామ రైతులు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్‌లతో, కేశన్నపల్లే గ్రామానికి చెందిన ఓ రైతు మేకలపోతుల బండితో ప్రధక్షణలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. జంగారెడ్డి పల్లే గ్రామస్థులు ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కు వచ్చే భక్తులకు అన్నీ విధాలా సౌకర్యాలను పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఎలాంటి సంఘటనలకు చోటివ్వకుండా ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ భద్రత చర్యలు చేపట్టారు. జాతర కు వెళ్లే దారుల్లో పోలీసులు



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.

**- నేడురామలింగేశ్వరస్వామీ జాతర రథోత్సవం**

నేడు (గురువారం)శ్రీ రామలింగేశ్వర స్వామీ జాతర ఉత్సవాల్లో భాగంగా ఉదయం 4 గంటల నుండీ ఆలయం చుట్టూ రథోత్సవ ప్రధక్షణ వుంటుందని, ప్రత్యేక పూజలు వుంటాయని భక్తులు అన్నీ గ్రామాల నుండీ పాల్గొని రామలింగేశ్వరుని ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ తెలిపింది.

**- రథోత్సవానికి నేడు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే లు రాక**

నేడు రథోత్సవ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్‌లు రానున్నట్లు కాంగ్రెస్, బి ఆర్ఎస్ మండల పార్టీల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, పల్లే నర్సింహారెడ్డిలు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం దోసల గూడెం కాలనీలో మంగళవారం సంక్రాంతి పండగ సందర్భంగా కొత్త బస్టాండ్ ఆవరణలో బస్టాండ్ కంట్రోలర్ తోడేటి చంద్రయ్య అధ్యక్షతన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిరిసిల్ల డిపో మేనేజర్ ఏ ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ వీరయ్య హాజరై ముగ్గులను పర్యవేక్షించారు. మొదటి బహుమతి మల్యాల ప్రియాంక మధ్యల నవిత, జంగ టిన జీడీ కావేరి టేకుమల్ల పావని మూడవ బహుమతి నల్ల బృందావని రెడ్డిమల్ల కిర్తన




టేకుమల్ల భరణి లకు బహుమతులను అందజేశారు. పలు కుల సంఘా అధ్యక్షులకు శాలువాలు పూలమాలలు మెమంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దోశల ఉపేంద్ర, టేకుమల్ల బాలయ్య, బొంబాయి మల్లేశం, గాధం శంకర్, సుదర్శన్, బండ రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నవారు కలెక్టర్‌కు అప్పగించాలి

**- ఎస్సై బి రామ్మోహన్**

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నందుకుగాను మండల తహసిల్దార్ ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పట్టణానికి చెందిన జిందం దేవదాస్ తండ్రి నారాయణ, తాడూరు గ్రామానికి చెందిన సురభి నవీన్ రావు తండ్రి సుధాకర్ రావు,జిల్లెల్ల గ్రామానికి చెందిన కోడూరి భాస్కర్ గౌడ్ తండ్రి రాజయ్య,తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన కోడి అంతయ్య తండ్రి పోచయ్య, మండేపల్లి గ్రామానికి చెందిన బండి దేవదాస్ తండ్రి రామయ్య వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్టు, అలాగే వారికి రిజిస్ట్రేషన్ చేయడంలో సహకరించిన అప్పటి తహసిల్దార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్వోలపై కూడా కేసు నమోదు చేశామని,ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారు ఎవరైనా ఉంటే స్వచ్ఛందంగా కలెక్టర్ కు అప్పగించాలని,లేనిచో చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి. రామ్మోహన్ తెలిపారు.

# వేముల సురేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం 23వ వార్డులో బిజెపి నాయకులు వేముల సురేష్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో వంగరి లహరి, మల్లోజు లక్ష్మీ, మల్లవ్వ, దికొండ కావ్య,భాను ప్రియ,సిరిమల్లె అక్షిత,నల్గొండ నవ్యశ్రీ, బత్తుల, మిట్టపెల్లి బులక్ష్మి,వేముల రజిత,గజేంగి పావని, ధ్యవనపెల్లి శ్రీలతలు పాల్గొన్నారు. ఈ పోటీలో ప్రథమ,ద్వితీయలుగా గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సతీష్, సాయిచంద్, గోపి, సురేష్,సాగర్, ఆంజనేయులు,శ్రీధర్,నరేష్,భూమేష్,మల్లేశం,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు కిట్ అందజేత

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని ముస్కానిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సింగిరెడ్డి వీరారెడ్డి తన తల్లిదండ్రులు కీ.శే. సింగిరెడ్డి. వెంకవ్వ -రాంరెడ్డిల స్మారకార్థం గ్రామ క్రికెట్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడస్ఫూర్తిని చాటి, విజేత గానిలిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు వీరారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ప్యాక్స్ డైరెక్టర్ కోమటిరెడ్డి చిన్ననర్సింహారెడ్డి, సావనపల్లి అనిల్,మద్ది మనోహర్,బద్దం రమణ రెడ్డి,సామ రమణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సింగిరెడ్డి కొండాల్ రెడ్డి,బద్దం అనిల్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం పద్మ నగర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మొర శ్రీకాంత్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని సహజమని, గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందికట్ల ప్రభాకర్, కుమ్మరి కుంట శ్రీహరి,సామల శ్రీనివాస్,ఆడెపు అమర్,ఉడుత సంతోష్, మొర కిరణ్, పొద్దుల గణేష్, ఒడ్నాల సాగర్, మచ్చ వంశీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాని, ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**సూర్య మెట్‌పల్లి**



నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు బీజేపీ పట్టణ అద్యక్షుడు బొడ్ల రమేష్ ఆద్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద క్షీరాభిషేకం చేశారు. ఎంపీ ధర్మపురి అరవింద్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పసుపు బోర్డు ఏర్పాటు చేశారని. పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, ఎంపీ అరవింద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్, చింతల శ్రీకర్ గౌడ్, ముత్యాల వెంకటరెడ్డి, తోకల సత్యనారాయణ, కృష్ణమూర్తి మిట్టపల్లి, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, సోమిరెడ్డి సునీత, తప్పెటి రజిని, బొడ్ల నగేష్, పాంపర్తి ఆనంద్, కొయ్యల లక్ష్మణ్ రైతులు కలాలి రాజిరెడ్డి, అరిగేలా రాకేష్, సుతారి భూమరెడ్డి, జెట్టి రూపేష్, దండెక నరసయ్య, మొగిలిపాక రాజయ్య, కాదాసు శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు రమేష్ యాదవ్, భీమనాథి విజయ్, శేఖర్ గౌడ్, మాదస్తు సాయిప్రసాద్, బోగ దత్తు, గుంటుక హనుమన్లు, ఆడెపు రాజేశ్వర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పసుపు బోర్డు ప్రారంభం పట్ల బీజేపీ నాయకుల సంబరాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక తహసిల్ చౌరస్తాలో నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డ్ ఏర్పాటు చేసిన సందర్భంగా మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం విలువైన కనుక అందించింది. ముఖ్యంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని రైతుల చిరకాల కోరిక ఎంపీ అర్వింద్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఎంపీ అర్వింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అన్నారు.పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు అనేక కొత్త అవకాశాలు రానున్నాయి, రైతులు లాభసాటి ధరకు పసుపు ను అమ్ముకునే వీలుంటుంది. పసుపు ప్రాసెసింగ్, ఎగుమతుల ప్రోత్సాహం, నూతన టెక్నాలజీలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచడం వంటి అంశాలపై రైతులకు మరింత అవగాహన కలుగుతుంది అని అన్నారు. జాతీయ పసుపుబోర్డు చైర్మన్ గా ఎన్నికైన పల్లె.గంగారెడ్డికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండల అధ్యక్షులు కొక్కు గంగాధర్, రాంరెడ్డి, రమేష్, బీజేపీ నాయకులు అమూద రాజు, నలువాల. తిరుపతి, సత్యనారాయణ, దశరథ రెడ్డి, రాజన్న, నరేష్, జున్ను రాజేందర్ సంతోష్, రాము,మహేష్, శేఖర్, పాల్గోన్నారు.

# కోరుట్ల పట్టణ ఎంఐఎం అధ్యక్షుడిగా ఎండి రఫీ నియామకం

## - ఘనస్వాగతం పలికిన ఎంఐఎం నాయకులు

**సూర్య-కోరుట్ల**



ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ కోరుట్ల ఎంఐఎం పార్టీ కోరుట్ల అధ్యక్షుడుగా ఎండి రఫీకు నియమాక పత్రం హైదరాబాద్‌లోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో అందజేశారు. పట్టణంలో ఎంఐఎం నాయకులు కార్యకర్తలు కోరుట్ల పట్టణంలోని జి ఎస్ గార్డెన్ నుంచి కోరుట్ల ఎంఐఎం కార్యాలయం వరకు బారీ ర్యాలీ నిర్వహించి పటాకులు కాలిచి సంబారాలు చేసుకున్నారు. ఈసందర్భంగా కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు మహ్మద్ రఫీ మాట్లాడుతూ కోరుట్ల పట్టణా అధ్యక్షుడుగా తనను నియమించిన ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకు ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్‌పై ఎంఐఎం పార్టీ జెండా రెపరెపలాడించాడానికి అందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతంచేయడానికి కృషి చెస్తాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వాజిద్, ఎంఐఎం పార్టీ కోరుట్ల యూత్ ఐకాన్ హాఫీజ్ ఖురేషి, ఎంఐఎం సహాయ కార్యదర్శి అబ్దుల్ రహీం, సలాం, సురేష్, పయజ్, ఎంఐఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా వేల్పుల స్వామి యాదవ్

**సూర్య రాయికల్**



రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా వేల్పుల స్వామి యాదవ్ ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు యం.డి అబ్దుల్లా, క్రాంతి కృష్ణలు ఒక ప్రక టనలో తెలిపారు. ఈనెల-12న జరిగిన నూతన రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక సమావేశంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాలలో పని చేస్తున్న వేల్పుల స్వామి యాదవ్ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా ఎన్నికైనట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షులుగా ఎన్నికైన వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ సంఘ పటిష్ఠతకు కృషి చేస్తానని, 1/2005 ఆక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ గానైనా సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని అన్నారు. సహాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువతలో స్నేహభావం పెంపొందించడానికి క్రికెట్ టోర్నమెంట్

**సూర్య గొల్లపల్లి**



గ్రామ యువకులను ప్రోత్సహిస్తూ మంచి స్నేహాలు పెంపొం దించడానికి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించినట్టు జగిత్యాల జిల్లా రెడ్డి జన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి హైకోర్టు అడ్వకేట్ యువ నాయకుడు కిష్టంపేట రామచందర్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి మండలం శ్రీ రాముల పల్లె గ్రామంలో గ్రామ యువకులు ఐదు టీములు క్రికెట్ జట్లు సంక్రాంతి పర్వదినం సందర్భంగా క్రికెట్ ఆటలు టాస్ వేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి, పొన్నం రఘుపతి గౌడ్, నల్ల నరసింహారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు గుండేటి తిరుపతిరెడ్డి,డి గ్రామానికి చెందిన యువకులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.యువకులకు ఎప్పుడు మంచి ప్రోత్సాహం ఇస్తున్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# గురుకులాల బలోపేతానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎస్సీ ఎస్టీ బీసీ సాధారణ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు. జిల్లా అధికారులను సైతం గురుకులాలో ఒక రోజు బస చేయాలని బాధ్యతలు అప్పజెప్పారని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధృవపత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, దుమల రాజ్ కుమార్,సొల్లుసురేందర్, శేఖర్ గౌడ్,రమణ రావు,గుమ్మల అంజయ్య,కుడుకల లక్ష్మణ్,జుంబర్తి శంకర్, పుల్ల మల్లయ్య, కొలగానీసత్యం, రవి, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఉరుమల్ల రాజేందర్ రెడ్డి, చేకూట శేఖర్ యాదవ్, మాదాస్ సతీష్, డీజే రాజు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో నాయకపు గూడెం ప్రథమ స్థానంలో గెలుపొందగా, బట్టపెల్లి స్థానం ద్వితీయ స్థానంలో నిలువగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన జట్లకు నిర్వాహకులు ఉరుమల్ల రాజేందర్ రెడ్డి, చేకూట శేఖర్ లు ట్రోఫీ అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను పలువురు అభినందించారు.

# మున్సిపల్ కమిషనర్‌కు కార్మికుల వినతి

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు,పీఆర్సీ బకాయిలు చెల్లించాలని కోరుతూ కార్మికులు బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులకు గ్లౌస్‌లు, చీపుర్లు నెలనెలకు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, లంక శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య కోరుట్ల రూరల్**



సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకుని బీజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు యూసుఫ్ నగర్ గ్రామంలో నిర్వహించారు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి నరేషం, రాజగోపాల్, న్యాయనిరనేతలుగా వ్యవహరించారు అనంతరం ముగ్గుల ను పరిశీలించి మొదటి రెండవ మూడవ రంగవల్లు లను గుర్తించి బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుకారామ్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఆనంద్, బుమనందం, చాట్ల ఆనంద్, నాగరాజు, శేఖర్, సాయి, లక్ష్మణ్, శ్రీనివాస్, కార్యకర్తలు విద్యార్థినిలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

- జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు
- వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తింపు
- నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో పలు అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సూర్య, మంథని**

అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని లోని శ్రీ లక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన మంథని నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, అనర్హులను ఎంపిక చేసి గ్రామ సభల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు. గ్రామ సభ ల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలం లోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్, సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్, రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (గ్రీన్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఅవుట్ ఉన్న




భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 వేల రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు ఉపాధి హామీపని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్లు నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితా ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రొసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్క్రూటినీ నిర్వహించి 13.93 లక్షల దరఖాస్తులను మొదటి విడతలో పరిశీలనకు జిల్లాలకు అందిస్తున్నారని, మనకు వచ్చిన దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకొని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకోవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ దేవర బోనాల పండుగ

**సూర్య, మంథని**

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మంథని మున్సిపల్ పరిధిలోని ప్రతి సంవత్సరం బోయిన్ పేటలోని నిర్వహించే ముదిరాజుల ఆరాధ్యదైవం లక్ష్మీ దేవర బోనాలు ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు సమర్పించారు.పెద్దసంఖ్యలో మహిళలు బోనాలతో లక్ష్మి దేవర గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మ వారికి నైవేద్యాన్ని సమర్పించారు.లక్ష్మీ దేవర ఆలయంలో పట్నాలు వేశారు. కుడుక, రవిక, కుంకుమ, పసుపు కానుకలుగా సమర్పించారు.మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి లక్ష్మీ దేవర బోనాల జాతర లో పాల్గొని అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలపై లక్ష్మీదేవర ఆశీస్సులుఉండాలని మొక్కుకున్నారు. ఈ ఉత్సవాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ పోలు శివ, మున్సిపల్ కౌన్సిలర్లు కాయితీ సమ్మయ్య,గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్, వి కె రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పీర్ పహడి దర్గా ఉర్స్ ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని బేగంపేట గుట్టపై గల సయ్యదిన పీర్ పహడి బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉర్స్ ఉత్సవాలకు గాను రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుంటారు. అలాగే పీర్ పహడి సాబ్ కు బేగంపేట గ్రామంలో నుండి గంధం (సందల్) భాజా బజంత్రీల మధ్య తీసుకువచ్చి స్వామి వారికి సమర్పిస్తారు. బేగంపేటతో పాటు కాగజ్ నగర్, మంథని, పెద్దపల్లి, కమాన్ పూర్ ప్రాంతాల నుండి గంధం తీసుకువచ్చి సమర్పిస్తారు. ఇప్పటికే భక్తుల సౌకర్యం ఏర్పాట్లను పూర్తి చేశారు. గుట్టపై వరకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అలాగే గంధాన్ని గుర్రంపై తీసుకురావడం జరుగుతుంది. గురువారం రోజున ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తారు. అలాగే భారీ ఎత్తున భక్తులు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది. కాగా బుధవారం రాత్రి రామగిరి ఎస్.ఐ పెట్టం చంద్రకుమార్, ఏ.ఎస్.ఐ ఈదునూరి స్వామి,కొత్త వినోద్, హెడ్ కానిస్టేబుల్ రాముల శ్రీనివాస్, బొట్ల.శేఖర్, రాంబాబు,లఖన్ తదితరులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షలు

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజ్ ఠాకూర్‌కు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, నాయకులు సారయ్య నాయక్, అఫ్సర్, మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం

- గర్రెపల్లి మండలం ఏర్పాటుకు కృషి
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య- సుల్తానాబాద్**



రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యమని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 10 లక్షల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణా రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని, అర్హులైనా ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు. ఈనెల 26 నుండి రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు, రైతు భరోసాతో ఎకరానికి 12 వేలు అందజేస్తామని అన్నారు. త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. అర్హులైన అందరికీ దశలవారీగా ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాను ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ గర్రెపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు బిఆర్ ఎస్ పార్టీ కుట్రలు చేస్తోందని, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారమే దీనికి అద్దం పడుతుందని చెప్పారు. కరీంనగర్‌లో ఇటీవల జరిగిన సంఘటన లో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరును చూసి టిఆర్ఎస్ పట్ల ప్రజలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారి రమేష్, నామని రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, చిలుక సతీష్, కల్లెపల్లి జాని పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ 50 వేల విరాళం

- మొదటి జీతాన్ని విరాళం అందచేసిన ఏ ఈ రాజ్ కుమార్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలోని శ్రీ గరుడ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన ఈర్ల భాగ్య- సమ్మయ్య కుమారుడు ఈర్ల రాజ్ కుమార్( ఏ ఈ ఈ)తన మొదటి వేతనం 50 వేల 670 రూపాయల విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ స్వామివారికి మొక్కులు తీర్చుకున్నానని ఏ ఈ రాజ్ కుమార్ తెలిపారు. కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రాజ్ కుమార్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు వాసాలమర్రి సత్యనారాయణ శర్మ, పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు ఈర్ల ఓదెలు, కమిటీ సభ్యులు వీరగోని రమేష్ గౌడ్, విట్టం సంపత్, దామ రవి, మల్లేష్, శంకర్ తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్

**సూర్య, మంథని రూరల్**



హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. మంథని మండలం నాగారం గ్రామంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి గోదావరిఖనికి చెందిన పరిక్షి టీం, ద్వితీయ బహుమతి 8 ఇంక్లైన్ కాలనీ వారు గెలుపొందారు. ఎస్ ఆర్ కె వాటర్ ప్యూరిఫై, తను ఆఫ్ సెట్ ప్రింటర్స్, బెల్లంకొండ దయాకర్ రెడ్డిలు టోర్నమెంట్ కు సహకారం చేశారు. మంథని ఏఎస్ఐ మల్లయ్య గౌడ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ పెద్దలు, ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో కాల్వ శ్రీరాంపూర్ మండలం ప్రజలు సుభిక్షంగా ఉండాలని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలను నిర్వహించారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ రోజు నిర్వహించే పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలను ఆనవాయితీగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ముదిరాజ్ ఇంటి నుండి పెద్దమ్మతల్లి





బోనాలతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పుర వీధుల నుండి డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాలతో, ఆనంద కోలాహలముతో మహిళలు బోనాలను నెత్తిన భూని పెద్దమ్మ తల్లి ఆలయం వద్దకు చేరి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లాపాపలు చల్లంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబమంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పలువురు నాయకులను సొసైటీ అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం సొసైటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు రానవేన శ్రీనివాస్, చిలువేరు శ్రీనివాస్, బంగారి రాజనర్సు, చొప్పరి మొగిలి, బంగారి లావణ్య రమేష్, రాణవేన క్రాంతి, చొప్పరి సదానందం, చెప్పాల శ్రీనివాస్, బంగారి శ్రీనివాస్, రాణవేన రమేష్, బందారి ఓదెలు, అక్కల రవి, చిలువేరు రమేష్‌తో పాటు నాయకులు కొలిపాక నరసయ్య, గోపగోని సారయ్య గౌడ్, వంగల తిరుపతిరెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, గాజన వేన సదయ్య, జూకంటి శిరీష, ఆడెపు రాజు, మాదాసి సతీష్, సబ్బని రాజమల్లు, అల్లం దేవేందర్, పొట్యాల మొండయ్య, మొగిలి సదానందం, జిన్న రామచంద్రారెడ్డి, ఆరేల్లి రమేష్, సుదాటి కరుణాకర్ రావు, శివరామకృష్ణ, తాండ్ర సురేష్, చెప్పాల వినోద్, పలువురు ముదిరాజ్ గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో దంత సమస్యలకు ఆధునిక పరిష్కారం

**సూర్య జగిత్యాల**

వృద్ధాప్యంలో దంత సమస్యలు తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల సీనియర్ దంత వైద్యనిపుణులు ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్ర కార్యాలయంలో సీనియర్ సిటిజెన్లకు దంత సమస్యలు-పరిష్కారం పై డాక్టర్ హరి విక్రమ్ అవగాహన కల్పించారు. సీనియర్ సిటీజెన్లకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విక్రమ్ మాట్లాడుతూ దేశంలో 65 ఏళ్లు దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30-40 శాతం మంది వరకూ ఉంటారని పేర్కొన్నారు. నోటి ఆరోగ్య సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయన్నారు. వృద్ధాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుందన్నారు. "సాధారణంగా ఎక్కువమంది దంత సమస్యలను తేలిగ్గా తీసుకుంటారు. నోటి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వరు. దీంతో వయసు పైబడుతున్న కొద్దీ దంతాలు ఊడిపోతుంటాయి. ఆహారాన్ని సరిగ్గా నమిలి తినలేరు. ముఖంలోనూ మార్పులు కనిపిస్తాయి. ఈ సమస్యలన్నింటికీ ఇప్పుడున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కృత్రిమ దంతాలను అమర్చవచ్చునని, కట్టుడు దంతాల మాదిరిగా కాకుండా ఇప్పుడొస్తున్న అధునాతన ఇంప్లాంట్లు సహజ సిద్ధంగా అమరుతాయన్నారు. పలు దంత వైద్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ కుమార్, కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, రాజ్ గోపాల్ చారి, బి.కరుణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మల్యాల అధ్యక్షుడు ఎం. దేవరెడ్డి, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, రాయికల్ అధ్యక్షుడు సాయ గౌడ్, కథలపూర్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కార్యదర్శి అల్లూరి బాపు రెడ్డి, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి, మేడిపల్లి కార్యదర్శి ఎం.డి.బురానోద్దీన్, జిల్లా, డివిజన్, మండల, గ్రామాల సీనియర్ సిటీజేన్లు పాల్గొన్నారు.

## ఎంక్వయిరీ టీం సభ్యులకు శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో భాగంగా వచ్చిన అర్జీలను విచారణ జరుకుటకు గ్రామంలో వారిగా నియమించబడిన టీం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గౌతమ్ రెడ్డి, డి ఆర్ డి ఓ, డి పి ఓ, డిఎస్ఓ, డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్, ఆర్డీవోలు, తాసిల్దార్లు, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీలు, అగ్రికల్చర్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగినది.



## అవగాహన కార్యక్రమం

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 26-1- 25 నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అమలు చేస్తున్నందున గ్రామపంచాయతీ కార్యదర్శులకు, గ్రామ ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్, జిల్లా పంచాయతీ అధికారి బి శేషాద్రి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె లక్ష్మీనారాయణ, మండల పంచాయతీ అధికారి మీర్జా అహ్మద్ బేగ్, కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడ్ల సత్తయ్యను బుధవారం పలువురు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. నగునూరులోని ప్రతిమ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి రూ.5వేలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి రూ.2వేలు యాప్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి రూ.2వేలు సత్తయ్యకు అందజేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ పూజం భూమరాజం తదితరులు ఉన్నారు.

## పసుపు బోర్డు ఏర్పాటుపై హర్షం

**సూర్య, కోరుట్ల టౌన్**



కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం పట్ల కోరుట్ల నాయకులు హర్షం వ్యక్తం చేసారు. భారతీయ జనతా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ పసుపు రైతుల ఎన్నో సంవత్సరాల కళను నెరవేరిందని, రెండు తెలుగు రాష్ట్రాలకు భారత దేశ పసుపు రైతులకు బంగారం పండించుకునే రోజు వచ్చిందన్నారు. ఎంపీ అరవింద్ కృషి పట్టుదల వల్లే పసుపు రైతుల కళ సాకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు ఆదిపెల్లి మహేష్, మ్యాకల గణేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ధమ్మా సంతోష్, రాగంశెట్టి సాయి కృష్ణ, నల్ల రాజకుమార్, పెద్దబోయిని జలందర్, భూమన్న, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఐఎంఏ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌పై గత ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్‌లో చేసిన అనుచిత వ్యాఖ్యలు, అనుచిత ప్రవర్తనను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఖండించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ను బుధవారం అసోసియేషన్ జగిత్యాల శాఖ కార్యవర్గ సభ్యులు, వైద్యబృందం దరూర్ క్యాంపులోని ఎమ్మెల్యే క్వార్టర్‌లో కలిసి సంఘీభావం తెలిపారు. ప్రజలు మెచ్చుకునే నాయకుడు, వైద్యుడు డా.సంజయ్ కుమార్‌పట్ల తోటి శాసనసభ్యుడు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యంలో సరి అయ్యింది కాదన్నారు. ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. డాక్టర్ జి హేమంత్, డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శశికాంత్ రెడ్డి, డాక్టర్ జి శ్రీలత, డాక్టర్ రజిత, డాక్టర్ సుధీర్ కోటగిరి, డాక్టర్ ఉదయ్ గౌడ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చింతా రమేష్, డాక్టర్ రాంబాబు ఉన్నారు.

## పసుపు బోర్డు తెచ్చిన ఎంపీ ధర్మపురికి కృతజ్ఞతలు

**సూర్య-కోరుట్ల**



ఇందూరు రైతుల కోరిక మేరకు పసుపు బోర్డు ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వర్చువల్‌గా పసుపు బోర్డ్ కార్యాలయం ప్రారంభించిన కేంద్రమంత్రి యూస్ గోయలు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి మాట తప్పక మడమ తిప్పకుండా జాతీయ పసుపు బోర్డును తెచ్చిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు చైర్మన్గా నియమితులైన పల్లె గంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## నంది అవార్డు గ్రహీతకు సన్మానం

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో బుధవారం జాతీయ నందిఅవార్డు గ్రహీత మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్‌ను పలువురు శాలువాలతో ఆత్మీయంగా ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేసారు. మండల కేంద్రానికి చెందిన మల్లుగారి నర్సయ్య గౌడ్ గత 46 సంవత్సరాలుగా విశిష్ట సేవలను గుర్తించిన తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ నంది అవార్డుతో ఇటీవల సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, జర్నలిస్ట్ ధ్యాన బోయిన శ్రీరామ్, గణపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస చారి, సామాజిక సేవా కార్యకర్త బొంగు మల్లేశం యాదవ్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుపై హర్షం, స్వీట్ల పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



జాతీయ పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్‌లో ప్రారంభించడం పట్ల కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊశన్నపల్లి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సీట్లు పంపిణీ చేశారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు ఇందూరు రైతుల చిరకాల వాంఛ అని, పసుపు బోర్డు ఏర్పాటుతో తెలంగాణ పసుపు రైతులకు మంచి గిట్టుబాటు ధర లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు ఏర్పాటుకు కృషి చేసిన నిజామాబాద్ ఎంపీ అరవింద్, కేంద్ర మంత్రి పీయూచ్ గోయల్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్కు దేవయ్య మల్లారెడ్డి, ముస్కు దండ రామన్న, కూస రాజు, ముస్కు శివరామకృష్ణ, ఆవుల రాములు, ముస్కు సతీష్, మేడిద రామన్న, ముస్కు సంపత్ రెడ్డి, ముస్కు కొండాల్, అనుముల సంజీవులు, ఆవుల మల్లారెడ్డి, ముస్కు రాములు, మంద చంద్రయ్య, మల్లారెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# 24 వ తేదీన కేంద్ర, రాష్ట్ర మంత్రుల పర్యటన

## - సభ స్థలం పరిశీలించిన కమీషనర్, మేయర్
## - సభ ఏర్పాటు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈ నెల 24 వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, స్థానిక శాసన సభ్యుల చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా బుధవారం రోజు కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి హౌజింగ్ బోర్డు లో పర్యటించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల అనంతరం నిర్వహించబోయే సభ కోసం స్థల పరిశీలన చేశారు. అనంతరం సభ ఏర్పాట్ల పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ స్మా సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు కావల్సిన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించామని తెలిపారు. స్మార్ట్ సిటీ లో అభివృద్ధి చేసిన "మల్టిపర్పస్ పార్క్" అంభేద్కర్ స్టేడియంలోని " స్పోర్ట్స్ కమర్షియల్ కాంప్లెక్స్ "ప్రభుత్వ పాఠశాలల్లో "ఈ క్లాస్ రూమ్స్" మరియు "పాఠశాలల అధునీకరణ "హౌజింగ్ బోర్డు రిజర్వాయర్ పరిదిలో ప్రయోగాత్మకంగా పూర్తి చేసిన "24/7 వాటర్ సప్లై" ప్రాజెక్టులను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్ట, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్‌లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించుకొని 24 వ తేదీన సంబంధిత ప్రాజెక్టులను లాంచనంగా ప్రారంభోత్సవాలు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల తదనంతరం హౌజింగ్ బోర్డులో అధికారికంగా ప్రజలతో సభను ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రుల సభాకు సంబంధించి కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి హౌజింగ్ బోర్డులో స్థల పరిశీలన చేశామని తెలిపారు. అనువైన స్థలం ఎంపిక చేశామని సభ ఏర్పాట్లకు సంబంధించిన పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. దానికి సంబంధించిన ఏర్పాట్ల పనులు కూడ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఆకుల పద్మ ప్రకాష్, డీఈ ఓం ప్రకాష్, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి పండుగ ఉత్సవాలు

**సూర్య, హుజురాబాద్**



సంక్రాంతి పర్వదినం సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జరిగిన సంక్రాంతి వేడుకలు ప్రజల ఆనందోత్సాహాల మధ్య మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ రోజున ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సంక్రాంతి వేడుకలు నిర్వహించడం ఆనవాయితి. వేడుకలను పురస్కరించుకొని నూతన ఆంజనేయస్వామి దేవాలయ కమిటి చైర్మన్ కొలిపాక శంకర్, వైస్ చైర్మన్ బల్లు పున్నం చందర్, డైరెక్టర్లు ప్రతాప నాగరాజు, భూసారపు శంకర్ తదితరులు వేడుకలకు ఏర్పాట్లు నిర్వహించారు. దేవాలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరింపజేశారు. భక్తుల తాకిడిని తట్టుకోవడానికి ప్రత్యేక భారీకేట్లను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం డాన్స్ మాస్టర్ శ్వేత ఆధ్వర్యంలో పిల్లలచే కూచిపూడి నృత్య ప్రదర్శన పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల ఆనవాయితి ప్రకారం ఆరెవాడ, ప్రతాపవాడ, ఇతర వాడల నుండి ఊరేగింపు బండ్లు అందంగా అలంకరింపజేసి డప్పు చప్పుళ్లతో అందమైన విద్యుద్దీపాలతో రథాలను సిద్ధం చేశారు. వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముత్యం రాజు, కుమారస్వామి, ప్రతాప మంజుల తదితరులు పాల్గొన్నారు. కాగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సంక్రాంతి వేడుకలకు ప్రత్యేక అతిథిగా వచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. పూజల అనంతరం ఊరేగింపు రథాలను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని స్వామిని వేడుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యూనస్ అలీ, పలువురు మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, పోలీసులు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల పరిశీలనపై అధికారుల సమావేశం

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అందించే సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఆహార భద్రత కార్డుల పరిశీలనతో పాటు తుది జాబితాను సిద్ధం చేయడానికి రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, గ్రామ పంచాయితి కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో మంగ ళవారం ఎంపిడిఓ ఎం.శ్రీధర్ అధ్యక్షతన మండల ప్రత్యేకాధికారి కొము రయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికా రి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 19 వ తేదీ వరకు అధికారులకు కేటాయించిన గ్రామాల్లో పారదర్శకంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. తుది జాబితాలో లబ్దిదారులను ఈ నెల 21 నుండి 23 వరకు ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీల్లో సభ నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఉప తహశీల్దార్ నిజామొద్దిన్, ఎంపీఓ సురేందర్, పశు వైద్య అధికారి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళలకు పెన్షన్, దుప్పట్ల పంపిణీ చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని ఈదర ఈ ఖాదిమాన్ ఈ మిలాత్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 105 వితంతు మహిళలకు పెన్షన్, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కార్యక్రమాల కోసం 50వేల రూపాయల విరాళం టిపిసిసి జనరల్ సెక్రటరీ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో ఎన్జివో సెక్రటరీ అబ్దుల్ సమాద్ నవాబ్ మరియు ఎన్జీవో సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఫ్లెక్సీల ధ్వంసంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో మండలంలోని నేతలు సంక్రాంతి పండుగ సందర్భంగా ఫ్లెక్సీలు మంత్రి పొన్నం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో ఏర్పాటు చేశారు. మంగళవారం తెల్లవారేసరికి మండలంలోని మల్లారెడ్డి పల్లి, కొర్కల్, వల్భాపూర్ గ్రామాల్లో మంత్రి పొన్నం, ఎమ్మెల్సీ వెంకట్ తో ఉన్న ఫ్లెక్సీలు ధ్వంసమైనందున, వీటిపై మండల మాజీ మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, అజయ్‌లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## అంగరంగ వైభవంగా గోదా కళ్యాణం

**సూర్య, హుజురాబాద్**

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పుష్య మాసంలో జరుగు శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మంగళవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు నందకిషోరాచార్యులు విశ్వక్సేనారాధన, పుణ్యవచనము, రక్షాబంధనము, నూతన యజ్ఞోపవేదం, యజ్ఞోపవేదం, కన్యాదానం, మధుపర్కం, సువర్ణ మంగళసూత్రధారణ, తలంబ్రాలు, బ్రహ్మముడి, ప్రత్యేక ద్రావిడ పారాయణం నిర్వహించారు. నిఖిలాచార్యులు గోదా రంగనాథ స్వామి కళ్యాణ విశేషాలను ప్రత్యేకంగా కళ్ళకు కట్టినట్లు వివరించారు. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE (MACT) AT KARIMNAGAR**
**M.V.O.P. No.[ 37 ] of 2023**

Between:
**Kukkala Swapna & others** ...Petitioners
And
**Kamre Vinod & Others** ...Respondents
To,
**R3]. Bobbili Mahesh S/o Lingaiah R/o Phanigiri Village of Nagaram Mandal of Suryapeta District. TS.**

Whereas the above named Petitioners had filed the above OP for Grant of Compensation an account of the death of kukkala suman caused in a motor Vehicle accident against you the R3 above stated and other respondents.

Please take notice that the above said OP is posted on **27-01-2025 at 10:30 A.M** before the above said Court for your appearance and counter if any in above subject matter, otherwise case will be called and determined as per law.

// BY ORDER OF THE COURT //
**[G. SRINIVAS GOUD]**
**# H.No.3-1-197/1,**
**Vasundra Nursing Home Complex,**
**Christian Colony KARIMNAGAR.**
**Mobile No.98498-36469**

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## కొత్తపల్లి ఘనంగా సంక్రాంతి వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలో ఘనంగా సంక్రాంతి, కనుమ వేడుకలు జరిగాయి. కొత్తపల్లి పట్టణంలో కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్, సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఇంట ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ నిదర్శనం తెలిపారు.

## చల్లూరులో ముగ్గుల పోటీల నిర్వహణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో కనుమ పండుగ రోజున ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో నలుగురి విజేతలకు చీరలను బహుమతి ప్రధా నం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలే మధుసూదన్, యూత్ నాయకులు ఎండి. సోహెల్, నారాయణ దాసు, కార్తీక్, నల్లవెల్లి సమ్మయ్య, ఎలివేణి సమ్మయ్య, బొంగుని రాజయ్య, తాండ్ర లక్ష్మణ్, బోదాసు సదయ్య, గంజి రాజు, చల్లూరి గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల బిల్లులను మంజూరు చేయండి

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లులను ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని, వెంటనే వాటిని మంజూరు చేయాలని సిఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయుల, పెన్షనర్ల, కార్మికుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఈహెచ్ఎస్, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ బిల్లులు, సలండర్ లీవ్ డిఏలు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. సిపిఎస్ రద్దు రెండో పిఆర్సి కమిషన్‌కు సంబంధించిన రిపోర్ట్‌ను తెప్పించుకొని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులై పెన్షన్లకు సంబంధించిన జీతాలు పెంచడానికి పిఆర్సి రిపోర్ట్ ను తెప్పించుకొని వెంటనే ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని అన్నారు. మంత్రివర్గ సబ్ కమిటీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలతో ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయలేదని, కనుక వెంటనే ఈ యొక్క సబ్ కమిటీ ప్రభుత్వ ఉద్యోగ అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగ సంఘ నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ - జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన**

**-జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక - జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు**

**-20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై సంబం ధిత అధికారులతో సమీక్షించారు. జనవరి 26 నుంచి నూతనంగా 4 ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు సంబంధించి పాటించాల్సిన విధానాల పై సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్ఫరెన్స్ లో తీసుకున్న నిర్ణయాలు, ప్రభుత్వం జారీ చేసిన గైడ్ లైన్స్ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రైతు భరోసా కు సంబంధించి అధికారులు వ్యవసాయ యోగ్యమైన భూమో కాదా అని మాత్రమే పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం ఒదించడం జరుగుతుందని అన్నారు.వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుం దని, రైతులలో అనవసర అపోహలు ప్రబల కుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి



పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలించాలని అన్నారు. సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములను చెరువులు, కుంటలలో ఉన్న భూములను డి మార్కింగ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి, పరిశ్ర మల అధికారి, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు సర్వే నెంబర్ల వారీగా అవ్వది భూములను డి మార్కింగ్ చేయాలని, పట్టణాలకు సమీపంలో పరిశ్రమలకు భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్ టెక్స్టైల్ పార్క్ ఆహార శుద్ధి పరిశ్రమ), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. రోడ్ల నిర్మాణానికి జరిగిన భూసేకరణ భూములు, మైనింగ్ కోసం అందించిన భూముల వివరాలను రైతు భరోసా నుంచి మినహాయించాలని, అర్హులైన ఏ ఒక్కరికి పథకం అందకుండా ఉండవద్దని, అదే సమయ ంలో అనర్హులకు ఎవరికి ప్రభుత్వ సహాయం ఆందవద్దని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన సిరిసిల్ల జిల్లాలో 9వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు లేదని తేలిందని, మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరా లను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేసే జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, డి.ఏ.ఓ. అఫ్జలి బేగం, మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తహసిల్దార్లు, వ్యవసాయ ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా చూడాలి

**-వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి రైతు భరోసా నుంచి తొలగించాలి**

**-భూమిలేని వ్యవసాయ కూలీలకు రెండు విడతల్లో రూ.12 వేలు**

**-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న నాలుగు కొత్త పథకాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అర్హులైన నిరుపేదలకు ఆ పథకాలు అందేలా చూడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఎన్టీపీసీ లోని మిలీనియం ఆడిటోరియంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇతర అంశాలపై నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి కార్యచరణ ప్రణాళికా, శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో సొంతంగా ఇంటి స్థలం ఉండి అత్యంత నిరుపేదలైన వారికి మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. సామాజిక ఆర్థిక సర్వే కింద పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను



పర్యవేక్షించాలని సూచించారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పనిచేయాలని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకాల డేటా, గూగుల్ మ్యాప్, రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూభారతి (ధరణి) నుంచి వ్యవసా య యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని ఆదేశించారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్, పెట్రోల్ బంక్, ఆహార శు ద్ధి పరిశ్రమలు), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, .ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని చెప్పారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు రెండు విడతలుగా అందించేంకు ప్రభుత్వం ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభిం చిందని, 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 20 రోజులు పని చేసి భూమి లేని రైతు గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న నాలుగు కొత్త పథకాలకు సంబంధించిన కార్యక్రమాల మార్గదర్శ కాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శిం చాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాతే తుది జాబితా తయారు చేయాలని ఆదేశించారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాలు అర్హులైన నిరుపేదలకు అందే కార్యక్రమాన్ని ప్రారంభించాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జెడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీఓ గంగయ్య, తహశిల్దార్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా గొంతుకై ప్రశ్నిస్తున్న సూర్య దిన పత్రిక

**- సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ అడ్లూరి**

**సూర్య ఎండపల్లి**

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన ప్రజల గొంతుకై ప్రశ్నిస్తున్న దినపత్రికగా సూర్య దినపత్రిక నిలిచిందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సూర్య దినపత్రిక క్యాలెండర్ ను, పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలెందర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలే ఏజెండా గా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారంలో సూర్య దినపత్రిక ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్, పాత్రికేయులు బాలసాని శ్రవణ్ కుమార్, బెత్తపు లక్ష్మీరాజం, ఉప్పు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లు శ్రీనివాస్, మేకల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడ్డ ఇద్దరు నిందితులు అరెస్ట్

**సూర్య మల్యాల..**

ఈనెల 4న మండల కేంద్రంలో ఓ ఇంట్లో అర్ధరాత్రి దొంగతనం జరిగింది కేసును మల్యాల పోలీసులు చేదించారు



మల్యాల ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం మల్యాల కేంద్రానికిచెందిన మంజుల ఇంట్లో ఈనెల 4న చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులు అదే గ్రామానికి చెందిన మ్యాక మహేష్ కుంద బాబు పాల్పడ్డారని గుర్తించి వారిని పట్టుకొని కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లను మూడున్నర తులాల బంగారం స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

గ్రామీణ క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహి ంచాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి మండలం



కాపులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాదర వేణి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్స్ ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు . ఇందులో విజేతలైన వారికి స్థానిక నాయకులతో కలిసి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో ఓడినా గెలిచినా నైపుణ్యం అభివృద్ధి చెందుతుంద`న్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తెలుగు వారి సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబింప చేసే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయ మన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు. ఈ టోర్నమెంట్స్ ను స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. విన్నర్ గా నిలిచిన వెంకట్రావుపల్లి జట్టుకు రూ.10 నగదు బహుమతిని, రన్నర్ గా నిలిచిన కాపులపల్లి జట్టుకు రూ .5 వేల నగదు బహుమతిని, షీల్డ్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఎడెల్లి శంకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి, సుకన్య, గాజుల ప్రవీణ్, నల్లపు తిరుపతి, పిట్టల స్వామి, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ధనుర్మాస భజన కార్యక్రమం

**సూర్య మంథని**

ధనుర్మాసమును పురస్కరించుకొని స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజుల పాటు నిర్విరామంగా నిర్వహించిన భజన మంగళవారం అర్ధ రాత్రి వరకు చక్రి భజన తో ఘనంగా ముగిసింది. డిసెంబర్ 16 నుండి జనవరి 14 అర్ధ రాత్రి వరకు నెలరోజుల పాటు అన్ని వాడలకు చెందిన భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మకర సంక్రాంతి పర్వదినమున పురస్కరించుకొని ఆలయంలో భజనపరులు పాలీలకు చెందిన భక్తులతో చక్రి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. చూడముచ్చటగా కొనసాగిన ఈ భజన కార్యక్రమంలో పట్టణంలోని వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. స్థానికంగా ఎంతో ప్రతిష్టాత్మకత కలిగిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి



దేవాలయంలో ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చిన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ భజన కార్యక్రమంలో అవధానుల శ్రీనివాస్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజ్యం, మహావాది విజయ్ కుమార్, శ్రీరంభట్ల నరహరి, అవధానుల (భయ్యాగారి) రాజు, రామడుగు శ్రీనివాస్, శ్రీరంభట్ల పురుషోత్తం, గట్టు లక్ష్మీ రాజ్యం, విష్ణు దాస్, మారుపాక నాగన్న, బాపు, అవధానుల హరి, పల్లి సత్యనారాయణ, చొప్పకట్ల హనుమంతు, నల్లగొండ శ్రీనివాస్, రంగి శివకుమార్, అవధానుల మధు, మహావాది కృష్ణమోహన్, బొబ్బిలి శ్రీనివాస్, కొంతం మోహన్, రావికంటి మనోహర్, రేపాల సత్యనారాయణ, భద్రయ్య, మోహన్, బ్రహ్మం, తల్లం శ్రీనివాస్, గంగా శంకర్, జంబోజి రాజేశం, బండారి ప్రసాద్, చందు, ఒల్లాల విజయ్ కుమార్, కొమురవెల్లి కృష్ణమూర్తి, రావికంటి రమేష్, కొమురోజు శ్రీనివాస్, నాగేందర్, అవధానుల సరోజన, గట్టు మాధవి భక్తులు ఆలపించిన భజన భక్తులను మంత్రముగ్ధులను చేసింది.

# విద్యార్థులలో దేశభక్తి నింపుతున్న సాహితీవేత్త డా. చిటికెన గేయం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ చిటికెన కిరణకుమార్ రచించిన గేయం విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తుంది. పలు జాతీయ అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త, ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసెర్చ్ ఫోరమ్ సభ్యులు అయిన డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ రచించిన ఎగురుతోంది ఎగురుతోంది మువ్వన్నెల జెండా అనే గేయాన్ని హైదరాబాద్ లోని పలు పాఠశాలలలో బోర్డులపై వ్రాసి, డిజిటల్ స్క్రీన్‌లపై ప్రదర్శిస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులు నేర్పుతున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశభక్తి గేయాలు,సామాజిక ఇతివృత్తం,మానవీయ




కోణంలో రచనలు, వ్యాసాలు కథలు సంపుటికలు అనేక పత్రికల్లో ప్రచురితమయ్యాయని వెల్లడించారు. తను రచించిన ఓ తండ్రి తీర్పు లఘు చిత్రంకు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులు కూడా లభించాయన్నారు. "ఎగురుతోంది ఎగురుతోంది మువ్వన్నెల జెండా" అంటూ రాసిన గేయం యూట్యూబ్ ద్వారా వైరల్ అవుతుందని, జెండా యొక్క మూడు రంగుల విశిష్టతను వివరిస్తూ గేయం రచించామన్నారు. త్యాగధనుల ఫలంగా లభించిన భారత స్వాతంత్రం గురించి నేటి విద్యార్థులు తెలుసుకోవలసింది ఎంతైనా ఉందన్నారు. కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ఎందరో మంది ఆత్మతర్పణం చేయగా సిద్ధించిన మన స్వాతంత్రాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, మానేరు రచయితల సంఘం సభ్యులు డా.పత్తిపాక మోహన్, ఎలగొండ రవి, జిందం అశోక్, బూర దేవానందం, వంశీ, స్థానిక కవులు, రచయితలు చిటికెన కిరణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# వాణీనికేతన్ ఉపాధ్యాయుడు డాక్టర్ తిరుపతి మరో అరుదైన గౌరవం

**సూర్య,ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట వాణినికేతన్ స్కూల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ముస్కానీపేట గ్రామానికి చెందిన డాక్టర్ తునికి తిరుపతికి మరో సారీ అరుదైన గౌరవం దక్కింది. తిరుపతి కవి రచయిత, సామాజిక కార్యకర్త,స్థానిక మండల కేంద్రంలోని వాణినికేతన్ స్కూల్ లో తెలుగు ఉపాధ్యాయుడు కొనసాగుతున్నాడు. తిరుపతి కి తెలుగు కీర్తి జాతీయ ప్రతిభ పురస్కారానికి ఎంపికైనారని అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ శ్రీ కత్తి మండ ప్రతాప్ బుధవారం ప్రకటనలో తెలిపారు. తిరుపతి తెలుగు భాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం తెలుగు సాహిత్యం తెలుగు కలల పరిరక్షణ కోసం నిరంతరంగా సాహిత్య సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల్లో సాహిత్య రంగంలో విశేష కృషికి గాను,శ్రీశ్రీ కళావేదిక,తెలుగు



అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్,వరల్డ్ రైటర్స్ ఫోరమ్ వరల్డ్ పోయెట్రీ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 21 తేదీన విజయవాడలోని శ్రీ కౌత్ పూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందుకొనున్నారు. ఈ సందర్భంగా సాహితీవేత్త తునికి తిరుపతి మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతికి,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణంలకు,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనిధి, మండల వాసులు, తిరుపతికి అభినందనలు తెలిపారు. తిరుపతి మాట్లాడుతూ జాతీయ పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు ఇల్లంతకుంట మండలానికి తీసుకొస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. తను ఆర్థికంగా చాలా సమస్యలు వున్నప్పటికి కళా రంగంపై ఉన్న మమకారంతో ముందుకు వెళుతున్నానని, దాతలు పెద్దలు కళాభిమానులు తనకు ఆర్థికంగా సహకరించాలని వేడుకున్నాడు.

## గ్రామస్థాయి కబడ్డీ పోటీలు విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**

సంక్రాంతి పండుగ సందర్భంగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, ఆధ్వర్యంలో అయిలాపూర్ గ్రామ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు మొదటి విజేత జై భీమ్ యూత్ రెండవ విజేత యునైటెడ్ యూత్‌లకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, విజేతలను అభినందించారు.ఎస్సై సంగమల్ల శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, పాక్స్ చైర్మన్ సాయి రెడ్డి, డైరెక్టర్ గడ్డం హనుమక్క, ఏనుగుందుల పద్మ, కేడీసీసీ మాజీ డైరెక్టర్ నాగునూరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్, మండల ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు బాద విజయ్, వేల్పుల రాజు,రంజిత్ రెడ్డి ,మరుపాక సుమన్, కొత్తూరి మధు, ఏలైజర్, మారంపెల్లి లక్ష్మణ్, అశోక్ ,మహేష్, మధు, అదీబ్, ముకేశ్, శివ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో ఘనంగా సంక్రాంతి కనుమ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో మంగళ, బుధ వారాలలో ఘనంగా సంక్రాంతి, కనుమ వేడుకలు జరిగాయి. ఆయా గ్రామాలలో దేవాలయాలలో పూజలు నిర్వహించారు. మహిళలు ఇండ్లలో వ్రతాలు నిర్వహించారు. కనుమ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఒకరింటికి ఒకరు వెళ్లి కుంకుమ బొట్టు పెట్టుకుంటూ, నోముకున్న వస్తువులను అందించి, కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## పీఎం మోడీ,ఎంపీ అరవింద్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**- పసుపు బోర్డు ఏర్పాటు పట్ల బిజెపి నాయకుల హర్షం**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజి పేట్ గ్రామంలో దేశ ప్రధాని మోడీ,ఎంపీ అరవింద్ ధర్మపురి చిత్ర పటానికి బిజెపి నాయకులు క్షీరాభిషేకం చేశారు.నిజమా బాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నంను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నెరవేర్చారు అని అన్నారు.పసుపు బోర్డు ఏర్పాటు వల్ల రైతులకు గిట్టబాటు ధర లభిస్తుందని,ఎంపీ ధర్మపురి అరవింద్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డుకు కృషి చేశారని అన్నారు.అనంతరం రైతుల ఆధ్వర్యంలో మోడీ,అరవింద్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో లో మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,భూపతి పూర్ సింగిల్ విండో అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి,సీనియర్ నాయకులు చిట్యాల లక్ష్మణ్,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ కుర్మా లింగారెడ్డి, నాయకులు కోల శంకర్,గుర్రు మల్లారెడ్డి,భోయిని నరేందర్, ఐండ్లేని ఎర్ర రెడ్డి,కంటే భూమేశ్,నేతుల తిరుపతి, ఇద్దం స్వామిరెడ్డి,గోనె రాములు,గడ్డం మల్లారెడ్డి, శేఖర్,నర్సారెడ్డి, ప్రసాద్,మహేష్,నరేష్,రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలో అన్నదమ్ములె విజేతలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆదర్శ యువత యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండస్థాయి షటిల్ టోర్నమెంటులో అన్నదమ్ముల టీం లే విజేతలుగా నిలిచి అబ్బుర పరిచారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి నిర్వహించిన ఫైనల్ షటిల్ టోర్నమెంటులో పెగడపల్లి గ్రామానికి చెందిన చిలువేరు సదయ్య-గౌరీ దేవిల కుమారులు చిలువేరు రాజు, చిలువేరు తిరుపతిల టీంలు మొదటి, రెండవ స్థానంలో నిలిచారు. ఈ టోర్నమెంటులో మండలంలోని ఆయా గ్రామాల నుండి సుమారు 16 టీములు పాల్గొనగా అందులో చిలువేరు తిరుపతి-చిద్రాల అనిల్ టీం విన్నర్‌గా, చిలువేరు రాజు-పత్తి చక్రధర్ రెడ్డి టీం రన్నర్ గా నిలిచారు. వీరికి నిర్వాహకులు విన్నర్‌కు రూ 5 వేలు ప్రోత్సాక బహుమతి, రన్నర్ టీంకు రూ 3 వేలు ప్రోత్సాహ బహుమతిని అందజేశారు. అయితే ఇందులో పాల్గొన్న క్రీడా పోటీల్లో అన్నదమ్ముల టీం లే ముదటి, రెండవ స్థానంలో నిలవడం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అరవింద్, శివకుమార్, రాజు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలు

**సూర్య మంథని**



ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69వ జన్మదిన వేడుకలు బిఎస్పి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ , మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బహుజన వర్గాల ప్రజలు మాయావతిని ప్రధానిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఇరుకిల్ల రాజనర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గొపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బోందాలు, జిల్లా అధ్యక్షులు గోట్టె రాజు, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, రామగుండం నియెజకవర్గ ఇంచార్జ్ ఇరుకిల్ల కనుకయ్య, అధ్యక్షులు జనగామ లింగయ్య, పెద్దపల్లి నియెజకవర్గ కార్యదర్శి సాతురి అనిల్, మల్హర్ మండల అధ్యక్షులు నక్క మహెష్, ఎస్ సంపత్, మంథని నియెజకవర్గ సినియర్ నాయకులు ఇరుగురాల సదానందం, మల్లరపు రవిందర్, రామగిరి మండల అధ్యక్షులు రేణికుంట్ల మల్లేష్, బూడిద సంజి, మంథని నియెజకవర్గనాయకులు రామ్మాన్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, బీవిఎఫ్ జిల్లా నాయకులు మచ్చ రాహుల్ ఇరుగురాల సాగర్, రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు మాహంకాలి మహెష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద్, గోదవరిఖని పట్టణ ఆధ్యక్షులు సిరికోండ సది, నీలం గణేష్, తాండ్ర శంకర్, జనగామ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

### ఆర్మీ డే సందర్భంగా
# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ ఆర్మీ సైనికులకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీకాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో ఆర్మీ-డే సందర్భంగా దేశ ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ పొందిన తరువాత సింగరేణి సంస్థలో చేరి ఓసీపీ-2 ప్రాజెక్టు లో సేవలందిస్తున్న మాజీ సైనికులు కోట రవీందర్ రెడ్డి,మదన్ ప్రసాద్,కసిం, దర్మేందర్‌లను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుము రి శ్రీనివాస్,డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మనం ఈ రోజు ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నామంటే దానికి కారణం భారత సైనికులు అని, 24 గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, కాశ్మీరు మంచును, మేఘాలయా వర్షాలను లెక్కచేయకుండా దేశరక్షణలో ప్రాణత్యాగానికైనా సిద్ధపడుతారని



అన్నారు. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచుగడ్డల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తున్నారు. వారిని రవించుకోవడం మన మన బాధ్యత అని తెలిపారు అలాగే మాజీ సైనికులు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ 1947లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1949 వరకు కూడా భారత సైన్యానికి ఒక బ్రిటీష్ అధికారి జనరల్ ఫ్రాన్సిస్ బుచర్ నాయకత్వం వహిం చారు. 1949 జనవరి 15న ఆయన పదవి విరమణ చేసిన భారతీయుడైన లెఫ్టినెంట్ జెనెరల్ యం యం కరియప్పకు భారత సైన్య పగ్గాలను అప్పగించారు. దీంతో భారత సైన్యానికి మొట్టమొదటి భారతీయ ఆర్మీ జనరల్ యం యం కరియప్ప చరిత్రకెక్కారు. ఆ రోజు భారత సైన్యం పూర్తిగా బ్రిటీష్ వారి నుంచి విముక్తి పొందింది గనుక ఈ రోజునే భారత సైన్యం ఇండియన్ ఆర్మీ డే వేడుకలు జరుపుకుంటుందని, మమ్ముల ను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యమంలో ఓసిపి-2 ప్రాజెక్టు సంక్షేమ అధికారి ప్రీతి,లయన్స్ క్లబ్ సభ్యులు ఎల్లంకీ రామారావు,మేకల మారుతి యాదవ్,పరాంకుశం శ్రీనివాస చారి మరియు కార్మిక సంఘ నాయకులు ఎంఆర్సీ రెడ్డి, రామిడ్ల మనోహర్, సంతోష్,సదానందం,రాజేందర్ పాల్గొన్నారు.

# ఈనెల 20న దుబ్బ రాజన్న ఆలయంలో వేలంపాట

**సూర్య సారంగాపూర్**

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివ రాత్రి జాతర సందర్భంగా ఈనెల 20న 12 గంటల 30 నిమిషాలు కు షీల్డ్ కం ఓపెన్ టెండర్ నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వద్లూరి అనూష పేర్కొన్నారు.ఒక సంవత్సరం వరకు టెంకాయ, బెల్లం, పూజా సామాగ్రి, అమ్ముకొనుటకు కోసం రెండు లక్షల రూపాయల ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనా లని ఆలయ కార్య నిర్వహణ అధికారి అనూష తెలిపారు.అలాగే పూలు, పూలదండలు, పండ్లు అమ్ముకునే హక్కు కోసం పదివేల రూపాయల తర్వాత చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈ సందర్భంగా సూచించారు. ఆట బొమ్మలు, గాజు బొమ్మలు అమ్ముకొనుట కోసం పదివేల రూపా యలు ధరావత్, పాదరక్షలు భద్రపరచుట కోసం ఐదు వేల రూపాయల ధరవత్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి అనూష పేర్కొన్నారు. అలాగే తక్కువ పాట కలిగిన పూజా సామాగ్రి, లడ్డు, పులిహోర ప్రసాదముల తయారీ సామాగ్రి అన్నదానము, కిరాణా సామాగ్రి, చలవ పందిర్లు వేయుట లైటింగ్ సౌండ్ సిస్టం, టెంట్లు, వంట పాత్రలు సామాగ్రి, రంగులు సున్నాలు వేయుట, పూల అలంకరణ అన్నదానం నిర్వహణ కోసం వేలంలో పాల్గొనేవారు వెయ్యి రూపాయల ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆలయ అధికారులు తెలిపారు. వేలంలో హక్కులు దక్కించుకున్న పాటదారులు పాడిన మొత్తంలో సగం డబ్బులు వెంటనే చెల్లించి రసీదు పొంద గలరని అన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 20న ఆలయ ఆవరణ లో నిర్వహించే వేలం పాట లో పాల్గొనే వారు శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి పెంబట్ల గారి పేరిట ఏదైనా బ్యాంకు నుండి డీడీ కానీ, నగదు రూపమైన చెల్లించి వేలంలో పాల్గొనా లని ఈ సందర్భంగా ఆలయాధికారులు తెలిపారు. ఈనెల 20న ఉదయం 10 గంటలకు శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిని అనూష పేర్కొన్నారు.

## శాస్త్రీయ నృత్యం అనేది సంస్కృతిలో ఒక భాగం

**- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం కల్వచర్ల లోని ప్రాచీన ఆలయం శ్రీ వేణుగో పాల స్వామి ఆలయం లో ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచా ర్యులు ఆధ్వర్యంలో వేణు ఆచార్యులు,రాజారాం పూజారుల సహకారంతో మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా భరతనాట్య గురువు విష్ణు ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో వారి శిష్యులు ప్రదర్శించిన భరతనాట్యం వచ్చిన భక్తులకు కనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం శాస్త్రీయ నాట్యాలకు పుట్టినిల్లు, అలాగే ఇక్కడ అనేక రకాల నాట్య కళలుతో కళకళలాడుతోందని, మన దేశంలో శాస్త్రీయ నృత్యం అనేది సంస్కృతిలో ఒక భాగంగా ఉండి బిన్న సంస్కృతులతో కూడిన మన సంస్కృతికి అనుగుణంగా భిన్న శాస్త్రీయ నృత్య కళలతో నిండి ఉంది, ప్రతి శాస్త్రీయ నృత్యం సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో మన సంస్కృతిని మర్చిపోకుండా చిన్నపిల్లలను శాస్త్రీయ నిత్యం నేర్చుకోవ డానికి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, నేర్పిస్తున్న వారి నాట్య గురువు విష్ణు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాట్యం చేసిన చిన్నారులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి సహకారంతో క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య, మారుతి యాదవ్ ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్ల సత్తయ్య, రాపెల్లి రమేష్, సన్నీ,ఆకారపు రేణుకా, రెండ్ల శ్రీనివాస్, సామల సతీష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లప్పుడూ ఐఎన్టియుసి అండగా ఉంటుంది

**- ఐఎన్టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ**
**- కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఐఎన్టియూసి యూనియన్ ఉంటుందని కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-1 సైట్ ఆఫీస్ నందు కార్మికుల సమక్షంలో ఐఎన్టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, గని పిట్ సెక్రెటరీ వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో గనిలోని ఉద్యోగులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ గని ఉద్యోగులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించి పంపిణీ చేశారు.ఈ సందర్భం గా కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ యూనియన్ పై నమ్మకంతో ఆర్జీ-3 ఏరియాలో సంవత్సరం క్రితం గెలిపించిన కార్మికులకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమం కోసమే ఐఎన్టియూసి పనిచేస్తుందని, ఉద్యోగుల సమస్యల పరిష్కరించుటకు ఐఎన్టీ యూసీ ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యం.ప్రభాకర్ రెడ్డి, సలీం, ఎండి ఆరిఫ్, తోకల ప్రవీణ్ రెడ్డి, పార్వతి సతీష్ కుమార్, పాసరతి రాజన్న, రంగు దిలీప్, ఎండి మజార్, కిరణ్, తిరుమలేష్, శంకర్, పులి రాజు, చుంచు కొమురయ్య, జంజర్ల తిరుపతి, రేండ్ల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు...

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం దోసల గూడెం కాలనీలో మంగళవారం సంక్రాంతి పండగ సందర్భంగా కొత్త బస్టాండ్ ఆవరణలో బస్టాండ్ కంట్రోలర్ తోడేటి చంద్రయ్య అధ్యక్షతన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

## బోన్ మారో మార్పిడి దాతను సౌదీ నుంచి రప్పించండి

**- ముఖ్యమంత్రికి బాధిత కుటుంబీకుల వినతి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణం 29వ వార్డుకు చెందిన కుక్కల చిన్న భీమయ్య వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలోని దమ్మామ్ లో అక్రమ నివాసిగా చిక్కుపోయాడు. అతని కుమారుడు సునీల్ బోన్ మారో (ఎముక మూలుగు) వ్యాధితో ఆసుపత్రి పాలయ్యాడు. బోన్ మారో మార్పిడి చికిత్సకు దాతగా భీమయ్యను సౌదీ నుంచి రప్పించాలని అతని భార్య గంగ లక్ష్మి కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి సహాయంతో సీఎం ఏ. రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు. చికిత్సకు కావలసిన డబ్బు కోసం తమ ఇల్లు అమ్మడానికి కూడా భీమయ్య ఇండియాకు రావలసిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. సౌదీ లో ఉన్న సామజిక సేవకులు గాజుల నరేష్ స్థానిక అధికారులతో పాటు రియాద్‌లో ఉన్న ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రిక

**సూర్య ఎండపల్లి**



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వార ధిగా సూర్య దిన పత్రిక నిలుస్తుం దని వైద్యులు ప్రశాంత్ పేర్కొన్నా రు. బుధవారం ధర్మారం మండల కేంద్రంలోని సంజీవని ఆసుపత్రిలో వైద్యులు ప్రశాంత్, మేనేజింగ్ డైరెక్టర్ ఎండి హఫీజ్ లు సూర్య రిపోర్టర్ చిలుక సతీష్ తో కలిసి సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సూర్య దినపత్రిక ముందు నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మధు హరికృష్ణ మారుతి సత్యం అంజి మహేష్, ఎండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్, పాత్రికేయులు చిలుక సతీష్, బాలసాని శ్రవణ్ కుమార్, బెత్తపు లక్ష్మీరాజంలు పాల్గొన్నారు.

## లోకల్ టోర్నమెంట్లో విజేత గూడెం క్రికెట్ క్లబ్

**సూర్య ముస్తాబాద్**



సంక్రాంతి పండగ సందర్భంగా గూడెం గ్రామములో చిటినేనీ రాజ్యలక్ష్మి అంజన్ రావు ఆధ్వర్య ములో గ్రామ యువతకు సంక్రాం తి పండగ సందర్భంగా గూడెం లోకల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వ హించడం జరిగింది.ఫైనల్ మ్యాచ్ లో గూడెం క్రికెట్ క్లబ్ విజేతగా నిలిచింది.రన్నర్ ఆఫ్ గా కింగ్ వారియర్స్ జట్టు నిలిచింది.విజేతకు3016 రూపాయలు,రన్నర్ కు 2016 రూపాయలను అందించడం జరిగింది. విజేతలకు మెడల్స్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య,మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు,కలకొండ కిషన్ రావు,ఎల్లం,వేణు పరశురాములు ఎ ల్లగౌడ్,శ్రీధర్, శ్రీనివాస్,వెంకట్ రమణ,గిరి,రుద్రమని,రత్నాకర్ సడిమే ల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 1997-98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో పలుకరించుకున్నారు.బుధవారం వైశ్య భవన్ లో ఆత్మీయ సమ్మేళనంలో ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను తలుచుకొని ఒకరినొకరు ఆప్యాయంగా గుర్తు చేసుకున్నారు. దాదాపు 27 ఏళ్ల తరవాత అందరు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని వారు అన్నారు.గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్తినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్‌కు సన్మానం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ కు మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమంలో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.

# ప్రణవ్ పయనం...... పరుగులు పెడుతోందా.....

- ప్రణవ్ మదిలో ఏముంది....? - ప్రణవ్ పయనంలో అడ్డంకులు ఏముంటాయి.....?
- మౌనం వెనక ఆంతర్యమేమి....? - ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తే తగ్గేదేలే
- కాంగ్రెస్ కార్యకర్తలు ప్రణవ్ కు ఏం చెబుతున్నారు......?- అందరి మాటలు వింటూ పార్టీ కోసం ప్రజల కోసం ఏం చేయాలనుకుంటున్నాడు
- కొందరు కాంగ్రెస్ లీడర్లు తమ క్రేజీ పెంచుకోవడానికే అబద్ధాలు చెబుతున్నారా......?

**సూర్య, వీణవంక**



గత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున హుజురాబాద్ నియోజక`వర్గం అభ్యర్థిగా, యువ నాయకుడుగా, హుజురా బాద్ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో దిగి ప్రతిపక్ష బిజెపి అభ్యర్థి మాజీ మంత్రి, ఎంపి ఈటల రాజేందర్, హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వంటి సీనియర్ నాయకులతో పోటీపడి వారు సాధించిన ఓట్ల మెజార్టీకి సమీపంలో తన సామర్థ్యాన్ని తక్కువ సమయంలో ప్రజల మన్ననలు పొంది సుమారు 53 వేల ఓట్లు సాధించ ుకొన్న వ్యక్తి ప్రణవ్. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ గా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మమేకమై పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలనే సంకల్పంతో ప్రణవ్ పనిచేస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం కొంతకాలం సౌమ్యంగా ఉంటూ పార్టీ పరిస్థితులను ప్రజల అవసరాలను కార్యకర్తలతో సమాలోచనలు చేస్తూ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వంటి ఎంతో మంది మంత్రులు, ఎమ్మెల్యేల సూచనల సలహాలు పాటిస్తూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్నారు.

**ప్రణవ్ కు కాంగ్రెస్ కార్యకర్తలు తప్పుడు సమాచారం అందిస్తున్నారా.....?**

నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రణవ్ వద్ద మెప్పు పొందేందుకు ఇతర కార్యకర్తలపై తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు సమాచారం. ప్రణవ్ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటో కార్యకర్తలకు ప్రజలకు ప్రశ్నగా మారింది. కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపి పార్టీ కోసం పని చేసే విధంగా ప్రణవ్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రుల సహకారంతో ప్రణవ్ హుజురాబాద్ నియోజకవర్గంలో కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమంపై కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష బిజెపి, టిఆర్ఎస్ నాయకులు చేసే ఆరోపణలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు.

**కాంగ్రెస్ ప్రతి కార్యకర్తకు ప్రణవ్ అండ......**

నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ఎన్నికలపై దృష్టి పెట్టడంతో పూర్తి సమాచారాన్ని వారి నుంచి సేకరిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ కార్యకర్త పట్టుదలతో పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులను గుర్తించి సమాచారం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిసింది. ఏ ఒక్క కార్యకర్త కూడా దిగులు చెందాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు అండగా తాను ఉంటానని మనోధైర్యాన్ని మదిలో నింపుతున్నట్లు కార్యకర్తలు అంటున్నారు. అందుకు నిదర్శనం గతంలో కంటే తాను మాట్లాడే మాటలలో ధైర్యమే నిదర్శనమని అంటున్నారు.

**నియోజకవర్గంలో గ్రామ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పదవుల కోసం కొందరు కార్యకర్తలు ఆరాటం......**

హుజురాబాద్ నియోజకవర్గం గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవులు పొందేందుకు కార్యకర్తలు ప్రణవ్ తో మంత్రులతో పావులు కదుపుతున్నట్లు సమాచారం. కొంతమంది కార్యకర్తలు మేము కాంగ్రెస్ పార్టీలో ఎంతోకాలంగా పనిచేస్తున్నామని ఇతర పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలకు అవకాశం కల్పించ వద్దని చెప్పడంతో సీనియర్ లైనా.....? జూనియర్ లైనా....? నిజమైన లీడర్ ను గుర్తించే ందుకు తాను ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

**స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభంజనం.....**

త్వరలో జరగబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికలలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించేందుకు ప్రణవ్ పోరాటం అంతా అని చెప్పనక్కరలేదని కార్యకర్తలు అంటున్నారు. దీంతో ప్రణవ్ పయనం పరుగులు తీస్తుందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని ఆ పార్టీ కార్యకర్తలు అంటున్నారు.

# కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**- బిఆర్ఎస్ నుంచి బహిష్కరించాలి.. - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



సభ్యత సంస్కారం మరిచి తోటి ఎమ్మెల్యే పైనే అధికారిక సమావేశంలో దూషణలకు దిగి భౌతికంగా దాడి చేసిన కాంట్రవర్సీ కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు విజ్ఞప్తి చేశారు. రోజురోజుకు శృతి మించుతున్న ఆగడాలను అరికట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సమాధానం ఇవ్వాలని సవాల్ విసిరారు. మీరంతా వెనుక ఉండి భౌతిక దాడులు చేయాలని ఉసిగొల్పుతున్నారా అని ప్రశ్నించారు. రౌడీయిజాన్ని గుండాయ ుజాన్ని బీఆర్ఎస్ పెంచి పోషిస్తున్నదా అని మండిపడ్డారు. గత పదేళ్ల కాలంలో ప్రతిపక్షంలో ఉన్న సమయం లో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఇలా దిగజారుడు రాజకీయాలు చేయలేదని పేర్కొన్నారు.మంగళవారం వెలిచాల రాజేందర్రావు మీడియాతో మాట్లాడుతూ ఆదివారం నాడు కరీంనగర్ కలెక్టరేట్లో ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్న అధికారిక సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై కౌశిక్ రెడ్డి దూషణలకు దిగి దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై ప్రశ్నించే హక్కు ఉంటుందని, వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దాడి చేసి కౌశిక్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశా రని మండిపడ్డారు. అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదని, కౌశిక్ రెడ్డి వ్యవహారంపై హుజురాబాద్ ప్రజలే ఛీకొడుత ున్నారని పేర్కొన్నారు. ఆయన చర్యల వల్ల హుజురాబాద్ ప్రజలే బాధపడాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు.కౌశిక్ రెడ్డి వ్యవహారంపై కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్ సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అధిష్టానం వెంటనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు.

# మకర జ్యోతి సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లో గల హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర సంక్రాంతి మకర జ్యోతి సందర్భంగా శ్రీ అఖిల అయ్యప్ప శబరి మల మహా పాదయాత్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ గడప నాగరాజు గురుస్వామి సహకారంతో మంగళంపల్లి రాజేశ్వర శర్మ,



డింగరి చాణక్య ఆధ్వర్యంలో ఉదయం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదానము, సాయంత్రం దేవాలయంలో అయ్యప్ప స్వామి జ్యోతి దర్శనం ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు అనంతరం అయ్యప్ప స్వాముల భజనలతో మహా పడిపూజ నిర్వహించినారు. మరియు అయ్యప్పలకు భక్తులకు అల్పాహార వితరణ చేసినారు. సాయంత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి గోవిందపతి భక్త మండలి ఆధ్వర్యంలో మహిళలు కోలాటాలతో అయ్యప్ప స్వామి ఊరేగింపు చేసినారు. ఈ కార్యక్రమంలో మహా పాదయాత్ర గడప నాగరాజు గురుస్వామి విజయ దంపతులతో పాటు డి. సంపత్



కుమార్, రుద్రాక్ష కృష్ణ, బండారి శ్రావణ గురుస్వామి, గడప కోటేష్, గడప పూర్ణ, వేముల విష్ణుమూర్తి పద్మ, లింగంపల్లి సత్యనారాయణ, దాడి, సంపత్ కుమార్ గురుస్వామి, అన్నాడు మల్లికార్జున్ రెడ్డి, పూజార్లు మూర్తి అయ్యగారు, శ్రీనివాస అయ్యగారు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో మాదిగల కళా ప్రదర్శన

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతుకలు.... లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శన విజయవంతం చేయా లని కోరుతూ బుధవారం హుజురాబాద్ లో మాదిగ కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుడు రామంచ భరత్ ఆధ్వర్యంలో పలువురు డప్పు కళాకారులు ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు డప్పులు వాయిస్తూ, పాటలు పాడుకుంటూ ర్యాలీ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శన జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభు, రాం రాజేశ్వర్, యంఎస్పి రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, ఇల్లందుల సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, బొడ్డు ఐలయ్య, బత్తుల రాజలింగం, మొలుగూరి కొమరయ్య, దానంపల్లి ఐలయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్, బొరగాల సారయ్య, ఆకునూరి అచ్యుత్, మేకల మొగిలయ్య, కుక్కముడి సంపత్ పాల్గొన్నారు.

# ఆర్జీ -3, అడ్రియాల ఏరియాలలో పర్యటించిన స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి బుధవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించారు. జి.యం. కార్యాలయానికి విచ్చేసిన వారిని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సన్మానించారు. ఈ సందర్భంగా రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, డిపిఎం గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు అధికారుల సమావేశం

**సూర్య గంగాధర**



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇండ్లకు సంబందించి, లబ్దిదారుల ఎంపికలో భాగంగా బుధవారం మండల ప్రజా పరిషత్ గంగాధర కార్యాలయము వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి దమ్మని రాము తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏం శ్రీనివాస్, మండల పరిషత్ ప్రత్యేక అధికారి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్ అనుపమ, సంబందిత (వ్యవసాయ, రెవెన్యూ, పంచాయత్ రాజ్,) శాఖల అధికారులు,సిబ్బంది, పంచాయతీ ప్రత్యేక అధికారులు, సంబందిత శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత..

**సూర్య, హుజురాబాద్ రూరల్**



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మోటారు వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం సందర్భంగా హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్స్ అవగాహన కల్పించారు. ఆటోలో పరిమితి మించి ప్రయాణికులను అనుమతించవద్దని కోరారు.డ్రైవింగ్ లైసెన్స లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు .ఇన్సూరెన్స్ రెన్యువల్, ట్యాక్స్, పొ ల్యూషన్ రికార్డులన్నీ బస్సులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు,ఆటో యూనియన్ నాయకులు రాం భద్ర స్వామి, కుమార్, రాకేష్ శ్రీనివాస్ రోహిత్ కొమురయ్య కిరణ్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.